https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 352 గురువారం 2-4-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.

# ఎల్డీఎఫ్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే

## కేరళలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారం



మోహన్‌లాల్ పంచ్ డైలాగ్‌తో సీఎం పినరయి విజయన్‌కు సెటైర్

నరేంద్ర మోదీ, విజయన్‌లను ఓడిస్తేనే మంచి రోజులని వ్యాఖ్య

హస్తానికి ఓటేస్తే పాత కేరళను చూపిస్తామని రేవంత్‌రెడ్డి హామీ

ఎర్నాకుళం రోడ్ షోలో పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్ 1**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ హోదాలో కేరళ వెళ్లిన రేవంత్ రెడ్డి... 'నీ పో మోనే విజయా..!' (విజయన్ నువ్వు దిగిపో) అంటూ ప్రముఖ సినీనటుడు మోహన్‌లాల్ పంచ్ డైలాగ్‌ను సీఎం పినరయి విజయన్‌కు అన్వయించి పలికి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కేరళలోని నేమం సహా పలు నియోజకవర్గాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన రేవంత్ రెడ్డి.. ఎల్డీఎఫ్‌కు ఓటు వ్యస్త బీజేపీకి వేసినట్లేనని పేర్కొన్నారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని మోదీ.. తిరువనంతపురం కమ్యూనిస్టు పినరయి విజయన్‌ను ఓడిస్తేనే కేరళకు మంచిరోజులు వస్తాయన్నారు. కేరళలో ఎల్డీఎఫ్, బీజేపీ మధ్య ఒప్పందాలు ఉన్నాయని, మోదీ, విజయన్‌లవి భిన్న భావజాలాలైనా భావాలు మాత్రం ఒక్కటేనని వ్యాఖ్యానించారు. నేమం నియోజకవర్గంలో యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ శబరీనాథన్ తరఫున పూంథురలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్సు కేరళలోకి రానీయకుండా లక్ష్మణ రేఖ గిసింది యూడీఎఫ్ అన్నారు. కేరళలో జాతీయ రహదారులు సహా పలు అభివృద్ధి పనులు నిలిచిపోయినా సీఎం పినరయి విజయన్ ఎందుకు నోరు మెదపట్లేదని ప్రశ్నించారు. కేరళ ప్రజలు బీజేపీ, ఎల్డీఎఫ్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ, సీపీఎంల మధ్య రహస్య అవగాహన ఉందని, అందుకే సీపీఎం వాళ్లపై ఎటువంటి కేసులూ ఉండవని ఆరోపించారు. దేశంలోని ప్రతిపక్ష నేతలను ఈడీ, సీబీఐలతో వేధించే బీజేపీ ప్రభుత్వం.. విజయన్ సర్కారుపై మాత్రం ఈగ వాలనీయట్లేదన్నారు. బీజేపీ, ఎల్‌డీఎఫ్ బయటకు పోటీ పడుతున్నట్టు కనిపించినా, అది ఉత్తుత్తి పోటీనేనన్నారు. కేరళ సమగ్రాభివృద్ధి యూడీఎఫ్ లక్ష్యమన్నారు. విద్యావంతులైన ఎందరో మలయాళీలు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని.. వారికి స్థానికంగా ఉపాధి కల్పించే పరిశ్రమలు లేవని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు కేరళ సమగ్రాభివృద్ధికి యూడీఎఫ్ ప్రణాళికలు రచిస్తోందని సీఎం రేవంత్ తెలిపారు. హస్తం పార్టీకి ఓటేస్తే పాత కేరళం ఏమిటో మళ్లీ చూపిస్తామని హామీ ఇచ్చారు. డెవలప్‌మెంట్ విత్ డిగ్నిటీతో ముందుకు వెళుతున్నామని సీఎం తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక ప్రగతి, అభివృద్ధి, అక్షరాస్యతలో కేరళ ఎప్పటినుంచో దేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందంటే.. అందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన కృషే కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

25న కొత్త పార్టీని ప్రకటిస్తాం.. ఆ రోజు చేరికలుండవు

సీఎం బీఆర్ఎస్ భుజాన తుపాకీ పెట్టి పొంగులేటిని కాల్చారు: కవిత



హైదరాబాద్, ఏప్రిల్ 1

రావణాసురుడు ఉండటం వల్లే రాముడికి, శకుని ఉండటం వల్లే కృష్ణుడికి గుర్తింపు దక్కిందని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికరంగా స్పందించారు. కేసీఆర్‌ను రావణుడిగా చెప్పిన రేవంత్, శకుని ఎవరో మాత్రం చెప్పలేదని పేర్కొన్నారు. జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తనను తాను మహాభారతంలోని బర్బరీకుడి పాత్రతో రేవంత్ పోల్చుకున్నారని, ఇది తనకు నవ్వు తెప్పిస్తోందని, బర్బరీకుడి మాదిరిగా రేవంత్ చేసిన త్యాగం ఏమిటో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. ఈనెల 25న కొత్త పార్టీ ప్రకటన ఉంటుందని చెప్పారు. పార్టీ ఎజెండా, ప్రజలకు ఏం చేయదల్చుకున్నామో అదేరోజు వివరిస్తామని చెప్పారు. ఆ రోజు పార్టీలో చేరికలు ఉండవని పేర్కొన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారన్నారని.. వారి పేర్లు సమయం వచ్చినప్పుడు తానే వెల్లడిస్తానని చెప్పారు. మాజీ మావోయిస్టులు కూడా పార్టీలోకొచ్చి సేవలందిస్తారని పేర్కొన్నారు. కొత్తపార్టీ ప్రకటనకు ముందు ఉమాభారతి లాంటి కొందరు జాతీయస్థాయి నేతలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని వెల్లడించారు.

# మీ సేవా చార్జీల భారీ పెంపు

## సవరించిన ధరలు తక్షణమే అమల్లోకి..

**హైదరాబాద్, ఏప్రిల్ 1**

మీ సేవ సులభంగా, వేగంగా

రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల్లో అన్ని సేవల ధరలను ప్రభుత్వం భారీగా పెంచింది. ఆయా సేవలపై 18 శాతం జీఎస్టీని ఇకపై వినియటరీగదారులే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ జీవో నంబర్ 1ని విడుదల చేసింది. ఈ సవరించిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాటగిరీ-ఏ కింద సేవలకు వసూలు చేసే రుసుం గతంలో రూ.35గా ఉండగా.. ప్రస్తుతం రూ.62కు పెంచారు. ఈ క్యాటగిరీలో అడంగల్, పహాణీ, జనన ధ్రువీకరణ పత్రం ప్రింట్ వంటి తక్షణ సేవలున్నాయి. ఇక క్యాటగిరీ-బీ సేవల చార్జీలు గతంలో రూ.45 ఉండగా.. రూ.80కి పెరిగాయి. ఇందులో కుల, ఆదాయ, నివాస, జనన, మరణ ధ్రువీకరణ, భూభారతి ఈ-కేవైసీ, కొత్త విద్యుత్తు కనెక్షన్ దరఖాస్తు వంటి సేవలున్నాయి. అలాగే ప్రింట్ల విషయానికొస్తే.. మొదటి నాలుగు పేజీల తర్వాత ఇచ్చే ప్రతి పేజీకి వసూలు చేసే స్కానింగ్, ప్రింటింగ్ చార్జీలు కూడా పెంచారు. ఇప్పటివరకు రూ.2 ఉండగా.. దాన్ని 2.50కి పెంచారు.

# అమెజాన్‌పై దాడి

## అన్నంతపనీ చేసిన ఇరాన్..


## అమెరికన్ టెక్ కంపెనీ లక్ష్యంగా క్షిపణులు

బహ్రెయిన్‌లో డేటా సెంటర్ ధ్వంసం

మస్క్ 'స్టార్ లింక్'నూ టార్గెట్ చేస్తామని హెచ్చరిక

ఇంధన ట్యాంకులు.. ఇజ్రాయెల్‌పైనా దాడులు


ఇరాన్, లెబనాన్‌పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్



దుబాయ్, ఏప్రిల్ 1:

అన్నట్టుగానే అమెరికా టెక్ కంపెనీలు, అమెరికన్ కంపెనీల భాగస్వామ్యమున్న గల్ఫ్ సంస్థలపై ఇరాన్ దాడులకు దిగింది. బుధవారం బహ్రెయిన్‌లోని అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ డేటా సెంటర్‌పైకి క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. భారీ పేలుళ్లతో డేటా సెంటర్‌కు మంటలు అంటుకున్నాయి. దీనితో ఈ సెంటర్ వేదికగా అందుతున్న అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు నిలిచిపోయాయి. అయితే ఏ స్థాయిలో నష్టం జరిగింది, సిబ్బంది ఎవరైనా గాయపడ్డారా అన్న వివరాలు బయటికి రాలేదు. గూగుల్, యాపిల్ సహా అమెరికా టెక్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటామని.. వాటిలోని ఉద్యోగులు వెంటనే ఆఫీసులను వదిలి వెళ్లిపోవాలని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించిన మరునాడే ఈ దాడి జరగడం గమనార్హం.

# అమరావతికి జై..



## రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

లోక్‌సభలో దాదాపు 2 గంటలు చర్చ

18 మంది ఎంపీల ప్రసంగం

జగన్ తీరును ఎండగట్టిన సభ్యులు

మూజువాణి ఓటుతో సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1**

జగన్ ఐదేళ్ల పాలనలో అంధకారంలో పడిన అమరావతి భవిష్యత్ ఇక దేదీప్యమానంగా ప్రకాశించేందుకు మార్గం సుగమమైంది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 2024 జూన్ 2 నుంచి అమరావతిని రాష్ట్ర రాజధానిగా చట్టం ద్వారా గుర్తిస్తున్నట్లుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. దానితోపాటు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) రాజధానిగా నోటిపై చేసిన ప్రాంతమంతా అమరావతి పరిధిలోకి వస్తుందని తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ బుధవారం ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై దాదాపు రెండు గంటలపాటు చర్చ జరిగింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు ఇందులో పాలుపంచుకున్నారు. బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించిన వైసీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆ తర్వాత బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. గురువారం రాజ్యసభ ముందుకు ఈ బిల్లు రానుంది. అక్కడ ఆమోదం పొందడం కూడా లాంఛనమే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం లభించగానే చట్టరూపం దాలుస్తుంది. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో తీవ్ర గందరగోళం, వాగ్యుద్ధాలు, ఎంపీల పరస్పర దాడులు, తోపులాటలు, పెప్పర్ స్ప్రే ప్రయోగాల మధ్య రాష్ట్ర పునర్విభజన బిల్లు-2014ను ఆమోదించిన నాటి దృశ్యాలకు భిన్నంగా.. సదరు చట్ట సవరణ బిల్లుపై బుధవారం చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో చర్చ జరిగింది. ఆమోదమూ లభించింది. వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్‌రెడ్డి వ్యాఖ్యలను టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు.. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌ను మిథున్‌రెడ్డి అడ్డుకునేందుకు చేసిన ప్రయత్నాలు తప్ప.. బిల్లుపై చర్చ, ఆమోదానికి ఎటువంటి అంతరాయం కలుగలేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీలు, ఎన్‌డీఏ పార్టీలన్నీ ముక్తకంఠంతో అమరావతి రాజధానికి చట్టబద్ధతను స్వాగతించాయి.



## వాణిజ్య సిలిండర్‌పై

# మళ్లీ బాదుడు

రూ.195.50 మేర పెంచిన చమురు సంస్థలు

రూ.2,320కి చేరుకున్న కమర్షియల్ సిలిండర్ ధర

పెరిగిన విమాన ఇంధన ధరలు.. విమానయానం ప్రియం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:**

వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర మరోసారి పెరిగింది. 19 కిలోల సిలిండర్ ధరను రూ.195.50 మేర పెంచుతూ ప్రభుత్వరంగ చమురు సంస్థలు బుధవారం నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లో సిలిండర్ ధర పన్నులు కలుపుకొని రూ.2,320కి చేరుకుంది. ప్రీమియం, బ్రాండెడ్ పెట్రోల్, డీజిల్ ధరలను కూడా చమురు కంపెనీలు పెంచాయి. ఢిల్లీలో ప్రీమియం పెట్రోల్(ఎక్స్‌పీ 100) ధరను లీటరుకు రూ.11 పెంచడంతో రూ.160కి చేరుకోగా, ఎక్స్‌ట్రాగ్రీన్ డీజిల్ ధర లీటరుకు రూ.1.50 పెరిగి రూ.92.99కి చేరింది. విమాన ఇంధన (ఏటీఎఫ్) ధర 114 శాతం పెరిగి కిలో లీటరుకు రూ.2.07 లక్షలకు చేరుకుంది. అయితే, ఇది అంతర్జాతీయ విమాన సర్వీసులకే వర్తిస్తుంది. దేశీయ సర్వీసులకు ఇంధనం ధర పెంపును 8.5 శాతానికే పరిమితం చేశారు. వాటికి కిలోలీటరు ఇంధనం ధర రూ.1,04,927కి పెరిగింది. ఇక సాధారణ పెట్రోల్, డీజిల్, గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ఎటువంటి మార్పులు లేవు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో.. సహజవాయువు దిగుమతులపై నీలినీడలు కమ్ముకున్నాయి.

దీంతో మార్చి 1వ తేదీన వాణిజ్య సిలిండర్ ధరను రూ.114 మేర పెంచారు. మార్చి 7న 14.2 కిలోల గృహవినియోగ సిలిండర్ ధరను రూ.60 మేర పెంచిన విషయం తెలిసిందే. కాగా, విమాన ఇంధనం ధర పెంపుతో దేశీయ, అంతర్జాతీయ సర్వీసుల మీద అదనపు ఇంధన రుసుం వసూలు చేయనున్నామని, ఇది కనిష్ఠంగా రూ.250 నుంచి గరిష్ఠంగా రూ.10 వేల వరకు ఉంటుందని ఇండిగో సంస్థ ప్రకటించింది. విమాన టికెట్ల ధరలు ఈ మేరకు పెరగనున్నాయి. యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే ఇండిగో సంస్థ ప్రయాణికుల నుంచి ఇంధన రుసుం వసూలు చేస్తోంది. ప్రస్తుత పెంపు దీనికి అదనం. ఇతర విమానయాన కంపెనీలు కూడా టికెట్ల రేట్లు పెంచే అవకాశం ఉంది.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**బయ్యారం, ఏప్రిల్ 1 :**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని తీసుకువచ్చిన సర్కిలర్ ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిరసిస్తూ బుధవారం జాతీయ రాష్ట్రీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం బయ్యారంలో మెయిన్ రోడ్డుపై మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ రాష్ట్ర నాయకులు బిళ్ళ కంటి సూర్యం ఐఎఫ్ టీయు రాష్ట్ర కార్యదర్శి ఎస్కె.మదర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో కార్మికులు సాధించుకున్న చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి బుధవారం వాటి అమలుకు పూనుకోవడం చాలా దుర్మార్గమన్నారు. దేశంలో 44 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు ఉన్నారని వారికి ఎటువంటి హక్కులు లేవన్నారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులను కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్స్ వలన కార్మికునికి తన హక్కును సాధించుకునే అధికారాన్ని కోల్పోతాడని కనీసం తన సమస్యపై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకునే స్థితిని కోల్పోతాడని యజమాన్యానికి ఎదురు తిరగకుండా కట్టు బానిసలుగా పని చేసే విధానానికి నిదర్శనమే లేబర్ కోడ్లని




అన్నారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా కొట్లాడి సాధించుకున్న హక్కులను అలానే ఉంచి నేడు తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చే నాలుగు కోడ్లకు వ్యతిరేకంగా ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కోశాధికారి పూజల లచ్చయ్య,భక్తుల ధనంజయ,గుర్రం పూర్ణ,జల్లి వెంకన్న, ఎస్కే.జానీ, సిఐటియు నాయకులు రాయబారపు,అప్పయ్య,రాము,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి గ్రామాలే పట్టు కొమ్మలు

**గూడూరు సిఐ వినయ్ కుమార్**




**గంగారం ఏప్రిల్ 1**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డా. శబరిష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో 100% హెల్మెట్లు ధరించే విధంగా, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు మరియు గాంజారహిత గ్రామాలుగా రూపుదిద్దుకొనేందుకు చేపట్టిన కార్యక్రమంలో మొదటి విడతగ, గంగారం మండలంలోని మడగూడ మరియు బావురుగొండ గ్రామాలలో వాహనదారులు 100% హెల్మెట్లు ధరించే విధంగా, సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు గాంజారహిత గ్రామంగా ఏర్పాటు చేస్తూ గ్రామపంచాయతీ తీర్మానం చేసి, దానిని ఆచరించి, విజయవంతంగా పూర్తి చేసినందుకు గూడూరు సిఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇరువురు సర్పంచులను ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా సి ఐ వినయ్ కుమార్ బుధవారం నాడు మాట్లాడుతూ ఇరువురు సర్పంచ్ లు చేసిన కృషి అభినందనీయమైనదని దేశాభివృద్ధికి గ్రామాలే పట్టు కొమ్మలని, గ్రామ ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు, హెల్మెట్లు ధరించడం మరియు యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు గాంజారహితంగా చేయడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజల నుండి లభిస్తున్న మద్దతు అభినందనీయమైనది అన్నారు. ఇదే ఒరవడిని మిగతా అన్ని గ్రామాల సర్పంచులు వారి వారి గ్రామాలలో అమలయ్యేలా మరియు ప్రజలందరూ ఆచరించేలా చేసి మా యొక్క ప్రయత్నాన్ని విజయవంతం చేసి మన జిల్లా ఎస్పీ గారు, ఒక గొప్ప సంకల్పంతో మీ క్షేమమే ధ్యేయంగా చేస్తున్న ఈ ప్రయత్నానికి గూడూరు, కొత్తగూడ మరియు గంగారం మండలాల ప్రజలు సహకరించవలసిందిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ మరియు గంగారం ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

# దోపిడీ,పీడనా లేని సమ సమాజం నిర్మాణమే మంగపతి రావుకు ఇచ్చే నివాళులు

**- సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మంగపతి రావు వర్ధంతి**

**గార్ల ఏప్రిల్ 01 :**
దోపిడీ,పీడనా లేని సమసమాజం కోసం ఆహోర్నిశలు పోరాడిన నిస్వార్థమైన సిపిఎం నాయకులు ఐతపు మంగపతి రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గార్ల మండల సిపిఎం పార్టీ నిర్మాతలలో ప్రముఖులు ఐతపు మంగపతి రావు వర్ధంతిని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి.శ్రీనివాస్, మండల నాయకులు ఎ.వీరాస్వామి,యం.నాగమణి,ఐ. గోవింద్,కె. ఈశ్వర్ లింగం,సిహెచ్. ఎల్లయ్య,టి.రమా,బి. ఉపేందర్ రెడ్డి,జె. సత్యం,వి. కొండయ్య,ఎ. అప్పిరెడ్డి,




మల్లయ్య, సర్వర్, ప్రవీణ్,ఎస్ కె.బాజీ,జి.వీరభద్రశీ, ఇస్తారి,నాగేశ్వరావు, పద్మ,సుజాత, నాగమణి, సిపిఎం కార్యకర్తలు, హామాలీ కార్మికులు ఉన్నారు.


# అడ్డదారిలో అనుమతులు లేకుండా అంబుజా సిమెంటు పరిశ్రమ పనులు చేస్తే సహించేది లేదు

**పర్యావరణ పరిరక్షణ వేదిక**




**రామన్నపేట, ఏప్రిల్ 1**
అదాని లాజిస్టిక్స్ లిమిటెడ్ పేరుతో అంబుజా సిమెంట్ కాలుష్య పరిశ్రమ పనులు చేస్తే మరో మహా ప్రజా పోరాటం తప్పదని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో-కన్వీనర్ ఎండీ రెహాన్ హెచ్చరించారు. రామన్నపేట అంబుజా సిమెంట్ ప్రతిపాదిత స్థలంలో భారీ యంత్రాలతో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న పనులను పర్యావరణ పరిరక్షణ వేదిక, అఖిల పక్షాల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు పరిశీలించి పనులు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య,ఎండి రెహన్ మాట్లాడుతూ విష కాలుష్యంతో ప్రజల ప్రాణాలు తీసే అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని మండల ప్రాంత ప్రజానీకం పెద్ద ఎత్తున ఆందోళన చేయగా వెనక్కి తగ్గి మళ్ళీ ఏదో సాకుతో పనులు ప్రారంభించడం సరికాదని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా భారీ యంత్రాలతో పనులు జరుపుతున్నారని ఏ నిర్మాణానికి అనుమతి ఉన్నదో ప్రజలకు మీడియా ముందు బహిరంగంగా చూపించాలని, స్థానిక గ్రామపంచాయతీకి సమాచారం అందించాలని అన్నారు. దొడ్డి దారిన పనులు ప్రారంభిస్తే ప్రాంత ప్రజలు చూస్తూ ఊరుకోరని మరో ప్రతిఘటన పోరాటం తప్పదని అన్నారు. రైతులకు మాయమాటలు చెప్పి నమ్మించి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి కాలుష్యంతో ప్రచారం దెబ్బతీసే అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పాలని చూస్తుంటే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంగా వ్యతిరేకించారని దీనిపై జిల్లా కలెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజలకు బహిరంగంగా సమాధానం చెప్పాలని అడ్డదారిలో భారీ యంత్రాలతో పనులు చేస్తే సహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక అఖిలపక్షాల నాయకులు మాజీ సర్పంచ్ గోదా శిరీష పృథ్వీరాజ్, ఊట్కూరు నర్సింహా, శానగొండ వెంకటేశ్వర్లు కొమ్ము శేఖర్, కొమ్ము రామస్వామి అంబాల అశోక్, గురిజాల మహేష్ రెడ్డి, జల్లెల మల్లేష్ సుదర్శన్,సమ్మయ్య,శీను వీరమళ్ళ లింగస్వామి, ఆకిటి శేఖర్, కల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులపై ప్రజాప్రతినిధుల వేధింపులు అరికట్టాలి : సిఐటియు



**వలిగొండ ఏప్రిల్ 1**
గ్రామాలలో నూతన సర్పంచులు వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికులపై అనేక వీధింపులకు చేస్తున్నారని, వ్యక్తిగతంగా కార్మికులపై కష్టాలు చేస్తున్నారని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ సెంటర్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ నరసింహ అన్నారు. మంగళవారం రోజున కార్మికులపై ప్రజాప్రతినిధులు వేధింపులు అరికట్టాలని స్థానికఎంపీడీవో ఆఫీస్ నందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో నూతన వచ్చినటువంటి ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ కార్మికులపై అనేక వేధింపులకు చేస్తున్నారని వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు పడుతున్నారని, కొన్ని గ్రామాలలో వేతనాలు చెల్లించే కాడ వ్యక్తిగతంగా కొందరు కార్మికులకు వేతనాలు ఇచ్చి కొందరు వేతనాలు ఆపడం కూడా జరుగుతుంది అని విమర్శించారు. భవిష్యత్తులో దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ �d వర్కర్స్ యూనియన్ నాయకులు పెడవెల్లి ఎల్లయ్య, రాజు రాములు, పావురాల శీను, యాదయ్య, సలగంజి లక్ష్మమ్మ వెంకటేశం, రాములమ్మ ,రాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

**ప్రమాదంలో తిరుమల గండి వాసులు**



**గంగారం, ఏప్రిల్ 1 :**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం తిరుమల గండి తండాకు చెందిన , బోడ వెంకన్న, తేజావత్ శ్రీహరి, గంగారం మండలానికి బ్యాంకు పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మడ గూడెం గ్రామ క్రాస్ రోడ్డు దగ్గర మూలమలుపు తిరిగే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిన ఇద్దరు యువకులకు గాయాలు 108 వాహనంలో గంగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

## నేడే మండలంలో గ్రామసభలు

**గంగారం, ఏప్రిల్ 1 :**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పలు గ్రామపంచాయతీలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2 వ తేదీ గ్రామసభలు నిర్వహించనున్న సందర్భంగా గ్రామ పంచాయతీ గ్రామ సభలను రైతు వేదికల్లో సర్పంచ్ ల అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ గ్రామసభలో సంబంధిత అధికారులు పాల్గొంటారు. అని, గ్రామస్తులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శిలు తెలియజేశారు.

## రాజ్యసభ సభ్యులు" వేం "ను కలిసిన ఆలేరు సర్పంచ్ దంపతులు



**నెల్లికుదురు, ఏప్రిల్ 01**
ఇటీవలే ఎంపీ రాజ్యసభ సభ్యులు,గా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా ముద్దుబిడ్డ, వేం నరేందర్ రెడ్డి నీ హైదరాబాదులో ని ఆయన స్వగృహంలో మండలంలోని ఆలేరు గ్రామ సర్పంచ్ దంపతులు నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ ఆలేరు నుంచి తారా సింగ్ బావి తండా వరకు తా రు రోడ్డు నిర్మాణానికి నిధులు 18 కోట్ల మంజూరుకు కృషి చేసిన వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. అదేవిధంగా ఆలేరు నుంచి కేసముద్రం మండలం కల్వల గ్రామం వరకు డబల్ రోడ్డు, స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యేవిధంగా తమ వంతు సహకారం అందించాలని ఆయనను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా త్వరలోనే నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారన్నారు. ఆయనను కలిసిన వారిలో మండల నాయకులు గుదే యుగంధర్ గౌడ్, తో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలను ఆదర్శవంతంగాతీర్చిదిద్దుతాం

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీ లక్ష్మీ రామానంద్**



**నర్సంపేట, ఏప్రిల్ 01**

నర్సంపేట మున్సిపాలిటీలో విలీన గ్రామాలైన నాగుర్లపల్లి,పర్శునాయక్ తండా 16వ వార్డును మున్సిపల్ యంత్రాంగంతో సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మి రామానంద్ ,స్థానిక వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ పరిశీలించారు. గ్రామంలోని డంపింగ్ యార్డ్, బతుకమ్మ ఆడుటస్థలం,పల్లె దవాఖాన,మట్టిరోడ్లును,డ్రైనేజ్ వ్యవస్థను,వారు పరిశీలించారు.విలీనమైన గ్రామ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు మరియు పౌర సేవలనుసమర్థవం తంగా అందించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరుఅందిస్తామని పారిశుధ్యం పట్ల ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామనిఅవసరమున్న చోట వీధి దీపాల ఏర్పాటు చేస్తామన్నారు.పార్టీలకతీతంగా ఎలాంటి బేషజాలం లేకుండా 16వ వార్డు అభివృద్ధి కోసం కావాల్సిన నిధులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు ముఖ్యులు మేఘ్య నాయక్, శంకర్ నాయక్, క్రాంతి కుమార్,కొర్ర రాహుల్,కొర్ర రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీర్చిన నాయకుడు.. నల్లబావిలో నీటి వెలుగులు

**చెరువుకొమ్ము తండ గ్రామంలోనీ బోడ తండలో మానవత్వం చాటుకున్న బోడ మురళి నాయక్**

**చెన్నరావుపేట, ఏప్రిల్ 01**

మండలంలోని చెరువుకొమ్ము తండ శివారున ఉన్న బోడ తండ నల్ల బావి నీటి కష్టాలకు తెరపడింది. చుక్క నీటి కోసం పడుతున్న దుస్థితిని చూసి చలించిన యువ నాయకుడు బోడ మురళి నాయక్, తన సేవా దృక్పథంతో ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చేసి ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపారు.ప్రజల కష్టమే తన కష్టంగాగత కొంతకాలంగా నల్ల బావి ప్రాంతంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉండేది. స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన బోడ మురళి నాయక్, దానిని కేవలం ఒక సమస్యగా కాకుండా తన బాధ్యతగా భావించారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి, నల్ల బావికి నీటి సరఫరా పునరుద్ధరించడమే కాకుండా, ప్రతి గడపకూ సురక్షిత జలం చేరేలా కృషి చేశారు.ప్రజల దాహం తీర్చినవాడే నిజమైన నాయకుడు. నీటి రూపంలో ఆయన అందించిన సేవ నిలిచిపోతుంది అని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సేవలో అభినందనీయం.**

ఒక పనిగా కాకుండా మనసున్న నాయకుడిగా బోడ మురళి నాయక్ చూపిన చొరవ గ్రామస్తుల జీవితాల్లో వెలుగులు నింపింది. నీటి రాకతో తండలోని



మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులుతొలగిపోయాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న చొరవ నిజమైన నాయకత్వానికి నిదర్శనమని పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా మురళి నాయక్ సేవా గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో: యూత్ నాయకులు బోడ శ్రీను, బోడ వెంకన్న,బోడ శ్రీనివాస్, శ్రీనివాస్,బోడ ప్రసాద్, బోడ కిషన్,హరి సింగ్, రాజేందర్,కిషోర్, భాస్కర్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుక

**స్వామియే శరణమయ్యప్ప అంటూ మార్మోగిన అయ్యప్ప కుటీరం**

**కుటిరంలో అయ్యప్ప జన్మదిన వేడుక జరుపుకోవడం సంతోషంగా ఉంది**

**గురు స్వామి, శివాలయం అర్చకులు వచ్చునూరి దేవేందర్ శర్మ**

**నర్సింహులపేట, ఏప్రిల్ 01**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో బుధవారం హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నరసింహుల పేట శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, అర్చకులు వచ్చునూరి దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, పంచామృతం అభిషేకాలతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింహులపేట మండలకేంద్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన హరిహర పుత్ర అయ్యప్ప కుటీరంలో స్వామి వారి జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి చాలా మంది దాతలు,భక్తులు సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. గణపతి కుమారస్వామి అయ్యప్పకు అభిషేకాలు నిర్వహించి, పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుర్రాల ఎల్లయ్య, వేముల ఎలేంద్ర దంపతులు, లౌక్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రాజేందర్ నాయక్ దంపతులు,స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ కావ్య దంపతులు, నర్సింహులపేట గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య, వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు శ్రీ నందనాచార్యులు,



గురుస్వాములు మొగులగాని యాదగిరి, ఎరనాగి రమేష్, కల్లెడ రమేష్, గుండాల బిక్షం, కల్లెడ మధు, అనుమాండ్ల వెంకట్ రెడ్డి, గూడూరు కనకం, మంచాల వేణు, ఎర్ర నరసయ్య, చౌడవరపు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం అయ్యప్ప స్వామిని రథము పై ఎక్కించి గ్రామ ముఖ్య వీదుల్లో భక్తుల భజన ల మద్య నృత్యాలు చేస్తూ రథయాత్ర నిర్వహించారు. ఈ రథయాత్రలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో, పిల్లల తల్లిదండ్రుల వంటల కార్యక్రమం




**నర్సంపేట, ఏప్రిల్ 01**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగానర్సంపేట మున్సిపల్ పరిధి మహేశ్వరంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసి డి ఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ మరియు సిపిడిఒమధురిమఆధ్వర్యంలోఅంగన్వాడి పిల్లల తల్లులతో వంటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథి గా హాజరైనారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గర్భిణీ బాలింత స్త్రీలతోపాటు ప్రీస్కూల్ పిల్లలకు కూడా ప్రతిరోజు పాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందనిదీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లలకు అందజేయడం ద్వారా నేటి ఆరోగ్యవంతమైన పిల్లలు రేపటి ఆరోగ్యవంతమైన పౌరులుగాతీర్చిదిద్దబడతారని తెలిపారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో వంట గదుల పరిశుభ్రత,తాగునీటి శుద్ధి మరియు పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. మధురిమ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీగా నమోదైనప్పటినుండి 5 సంవత్సరాల పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటల విద్యను అందిస్తున్నామనిప్రతి అంగన్వాడీ కేంద్ర పరిధిలో గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి వచ్చేటట్లు కమిటీ చైర్మన్,సభ్యులు సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గారు మరియుకౌన్సిలర్స్,పరిశీలించారు.అనంతరం వంటలు చేసిన పిల్లల తల్లులకి మున్సిపల్ చైర్ పర్సన్ బహుమతులను ప్రధానం చేశారు.అదేవిధంగా 14,15వ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పారిజాతం, మున్సిపల్ కౌన్సిలర్స్ ఏవూరి శ్రీనివాస రెడ్డి,బుస శిరీష రాజు,శ్రీరామోజు రోజారాణి,పొన్నాల మనీష ప్రకాష్,అంగన్వాడీ టీచర్స్ నల్లాభారతి, రాధ, శిరీష, కవిత,రమసజాత,రాణి,అరుణ,సుశీల,పద్మ,కళ్యాణి,అంగన్వాడీ పిల్లల తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంపై అవగాహన సదస్సు



**ఖానాపూర్, ఏప్రిల్ 01**

అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం పై అవగాహన తో పాటుగా చిన్నారుల తల్లులకు వంటల ప్రోగ్రాం నిర్వహించారు.చిన్నారులకు అందించే పౌష్టికాహారం పై అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారంతో పాటుగా ప్రీ ప్రైమరీ విద్యా కార్యక్రమాల్లో టీచర్స్ ఎక్కువ శ్రద్ధ చూపించి లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని అన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా చేపడుతున్న తప్పకుండా ప్రజలకు చాలా ఉపయోగపడతాయని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను సుఖప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేర్పించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నంగునూరి రమేష్, అంగన్వాడి సూపర్వైజర్ రమ ఉప సర్పంచ్ ఉప్పు రాజు వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమాదేవి, గుండ్లపెల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, తోటకూరి సంధ్య ఎస్‌హెచ్ఓ లీల ఏఎన్ఎం సునీత సీసీ కరుణ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల చట్టాన్ని రద్దు చేయాలి

**బస్టాండ్ నుండి అంబేద్కర్ స్టాచ్ వరకు భారీ ర్యాలీ**

**సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య,**




**కురవి ఏప్రిల్ 1**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఇంటర్నే రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి లేబర్ చట్టాన్ని కార్మికులు మోయలేని భారంగా ఉంటుందని ఆయన మండిపడ్డారు, కార్మికుల శ్రమను దోచుకునేందుకు పెట్టబడుదా రులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడల చట్టం ఉపయోగ పడుతుం దని ఆయన అన్నారు, 18 గంటల పని విధానాన్ని కార్మికులు ప్రాణాలు త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసుకోవడం జరిగిందని దానిని ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 12 గంటల విధానాన్ని అమలు చేయడం కోసం పావులు కలుపు తుందన్నారు, ఇప్పటికైనా మొదటి నుంచి ఉన్న కార్మిక సంఘాల కార్మిక చట్టాలను అమలు చేయాలి నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలి విద్యుత్ సవరణ బిల్లును 2022 సవరణ సంవత్సరం సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని లేని పక్షంలో కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో శిరసాని కాళేశ్వరి దుండి హేమలత, దుంద్ర నిర్మల, విజయ, భద్రకాళి, సుజాత, సుజిత, జోష్ణ, రాధిక, ఉమా, సునీత, పార్వతి, సులోచన, శైలజ, వెంకటమ్మ, అనిత, కవిత, చిన్ని, జయ, దివ్య, అనిత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు,

# మాద సోమయ్య మరణం సిపిఐ పార్టీ తీరని లోటు



**యాదాద్రి, ఏప్రిల్ 1**


భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు మాద సోమయ్య మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు ఆ చిన్నతనం నుండి పార్టీకి ఆకర్షితులై ముద్దపురం గ్రామానికి తను అనేక ఆందోళన పోరాటాలలో మాధ సోమయ్య పాత్ర అనేకమైనదని అన్నారు ఆనాటి గుర్రం యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే గారి నిధులను ఇండ్ల ఏర్పాట్లు తన పాత్ర ఎంతో ఉన్నదని అన్నారు వారి మరణం పట్ల సంతాప సానుభూతి వ్యక్తం చేస్తూ పార్థవదేహానికి ఎర్ర జెండా కప్పి జోహార్లర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగందుల అంజయ్య,ఎల్లంకి మహేష్,పోలపాక యాదయ్య, సర్పంచ్ సామ సరస్వతి రాము రెడ్డి, ఉపసర్పంచ్ బడక శ్రీనివాస్,కట్ల యాదగిరి, బత్తుల బిక్షపతి, సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహ చారి, గుండె గాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

MANA SAMAJAM

మన సమాజం

తెలుగు డిజిటల్ దినపత్రిక

గురువారం, ఏప్రిల్ 2, 2026



## మాస్ పల్స్ తెలిసింది

అగ్ర హీరోలతో కలసి భారీ చిత్రాల్లో నటిస్తున్నా.. మంగళూరు సోయగం పూజాహెగ్డేకు అదృష్టం కలిసి రావడం లేదు. బాక్సాఫీస్ ఫలితాల పరంగా ఈ భామ కాస్త నిరుత్సాహంగా ఉంది. అయితే అవకాశాలపరంగా ఎలాంటి లోటులేదని, ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ హిట్‌తో ముందుకొస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నది. తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుందీ భామ. కెరీర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాల్లో నటించడం వల్ల మాస్ పల్స్‌ని బాగా అర్థం చేసుకున్నానని తెలిపింది. గ్లామర్ రోల్స్ కాస్త బోర్? అనిపించినా.. తన స్క్రీన్?ప్రజెన్స్? చూసి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నానని ఈ సొగసరి చెప్పుకొచ్చింది. 'ఇప్పుడు గ్లామర్? రోల్స్?పై ఏమాత్రం మక్కువ లేదు. ప్రభావవంతమైన పాత్రలు చేస్తేనే కెరీర్?లో లాంగ్విటీ ఉంటుందనే విషయం అర్థమైంది. ఇక ఇండస్ట్రీలో పోటీ గురించి నేను అస్సలు ఆలోచించను. ప్రతిభ ఉంది కాబట్టే ఇప్పటికీ భారీ చిత్రాల్లో అవకాశాలొస్తున్నాయి. భవిష్యత్తులో నటిగా సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నా' అని పూజాహెగ్డే పేర్కొన్నది. ఈ భామ దళపతి విజయ్?తో కలిసి నటించిన 'జన నాయగన్?' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది.

## ఎమోషనల్ లవ్ డ్రామా నిలవే




సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కె.వెన్నంతో కలిసి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నిలవే'. శ్రేయాసి సేన్ కథానాయిక. రాజ్ అల్లాడ, గిరిధర్‌రావు పోలాడి, సాయి కె.వెన్నం నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్నది. ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 13న సినిమాను విడుదల చేయనున్నట్టు మంగళవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఎమోషన్స్‌తో కూడిన మ్యూజికల్ లవ్ డ్రామా ఇదని, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా సినిమా రూపొందుతున్నదని మేకర్స్ తెలిపారు. హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, నీవన్ కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: దిలీప్ కె.కుమార్, సంగీతం: కల్యాణ్ నాయక్, నిర్మాణం: పీవోవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్.

## అవన్నీ అబద్ధాలే

తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది తెలుగమ్మాయి డింపుల్ హయాతి. త్వరలో మరికొన్ని సినిమాలతో ఈ అందాలభామ సందడి చేయనున్నది. ఇదిలావుంటే.. డింపుల్ హయాతి వివాహిత అని, తన భర్త పేరు డేవిడ్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు డింపుల్ స్పందిస్తూ, తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చింది. 'నాకు పెళ్లి అయ్యిందంటూ గతంలో చాలామంది రాశారు. అవన్నీ అబద్ధాలే. నేను అవివాహితను. ఇలాంటి వార్తలు నా కెరీర్‌ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. అందుకే వివరణ ఇస్తున్నా.' అని చెప్పుకొచ్చింది డింపుల్ హయాతి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సమాధానం వైరల్ అవుతున్నది.



## స్లమ్ డాగ్‌లో విభిన్నంగా..



తమిళ అగ్రనటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న విభిన్న కథాచిత్రం 'స్లమ్ డాగ్'. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. పూరి కనెక్ట్స్, జెబి మోహన్? పిక్చర్స్ పతాకాలపై పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్?, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రం షూటింగ్? పూర్తి చేసుకొని పోస్ట్? ప్రొడక్షన్ దశలో ఉన్నది. కన్నడ అగ్రనటుడు దునియా విజయ్? ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాకు చెందిన ఆయన ఫస్ట్?లుక్? పోస్టర్?ని మేకర్స్? విడుదల చేశారు. విభిన్నమైన గెటప్?లో కనిపిస్తున్న దునియా విజయ్?ని ఈ పోస్టర్?లో చూడొచ్చు. ఆయన ఎనర్జిటిక్? ఎక్స్?ప్రెషన్? ఆ పాత్రలోని ఇన్?టెన్సన్ని తెలియజేస్తున్నది.

ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను ఇందులో దునియా విజయ్? చేస్తున్నారని మేకర్స్? తెలిపారు. సంయుక్త మీనన్? కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్?, విజయ్?కుమార్? ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, సమర్పణ: ఛార్మీ కౌర్, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.